News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in


# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :239 | ఖమ్మం | గురువారం అక్టోబర్ 9, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad





AICC PRESS RELEASE

ASSEMBLY BYE-ELECTIONS - 2025

TELANGANA

The Congress President, Shri Mallikarjun Kharge, has approved the candidature of **Shri Naveen Yadav** as Congress party candidate for the ensuing bye-election to the Legislative Assembly of Telangana from 61 – Jubilee Hills Constituency.

For favour of publication.

( K.C. VENUGOPAL )
General Secretary AICC
8th October, 2025

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్

- ఏఐసీసీ నుండి ప్రకటన వెలువడిన ప్రకటన
- ఉప ఎన్నిక కోసం టిక్కెట్ ఆశించిన పలువురు నాయకులు
- నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ఖరారు చేసింది. దీనికి సంబంధించిన ఏఐసీసీ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టిక్కెట్ కోసం అధికార పార్టీ నుంచి పలువురు ఆశావహులు పోటీ పడ్డారు.తెలంగాణ కాంగ్రెస్ నేతలు పార్టీ యువ నాయకుడు నవీన్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, సీఎన్ రెడ్డి పేర్లను అధిష్ఠానానికి పంపించారు. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరు కూడా పరిశీలనలో ఉన్నప్పటికీ, ఆయన పోటీలో లేనని నిన్న స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో, అధిష్ఠానం వారి పేర్లను పరిశీలించి నవీన్ యాదవ్ పేరును ఖరారు చేసింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల

సంఘం నిన్న విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్ జరగనుండగా, 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణించడంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది.



# స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్!

## నేటి నుంచి పల్లెల్లో ఎన్నికల కోలాహలం
## 2,963 ఎంపీటీసీ, 292 జెడ్పీటీసీ స్థానాలకు నామినేషన్లు

- నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ
- షెడ్యూల్ ప్రకారం నేడు యథావిధిగా ఎన్నికల నోటిఫికేషన్
- రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు మార్గం సుగమం అయింది. నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలో షెడ్యూల్ ప్రకారం నేడు యథావిధిగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. నేడు నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది.నేడు ఉదయం 10.30 గంటల నుంచి నామినేషన్‌లు స్వీకరించనున్నారు. తెలంగాణ

# కాంగ్రెస్, ఎంఐఎం ఒకే తాను ముక్కలు



కాంగ్రెస్, ఎంఐఎం ఒకే తాను ముక్కలనీ.. చీకటి ఒప్పందం కారణంగానే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎంఐఎం పోటీ చేయడం లేదని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. రాష్ట్ర భాజపా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో గత శాసనసభ ఎన్నికల్లో 9 స్థానాల్లో పోటీ చేసి, రాబోయే బిహార్

# పత్తి కొనుగోళ్లకు అన్ని విధాలా సహకారం

మద్దతు ధర పెంచాలి: మంత్రి తుమ్మల



సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహకరిస్తున్నామని...తమ చొరవ వల్లనే జిన్నింగ్ మిల్లులు జాబ్‌వర్క్ టెండర్లలో పాల్గొన్నాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. "పత్తి కొనుగోళ్లపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించినందుకు తెలంగాణ రైతుల తరపున

# ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రభాకర్ రావుకు బిగుస్తున్న ఉచ్చు



- ఫోన్ ట్యాపింగ్ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
- ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలన్న తెలంగాణ సర్కార్
- ఫోరెన్సిక్ నివేదిక కోర్టుకు అందజేత


:తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఫోరెన్సిక్ నివేదికలో కీలకమైన ఆధారాలు లభించాయని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావుకు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది.జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సొలిసిటర్

వివరాలు 2లో..

# మూడు దగ్గు మందులను నిషేధించిన తెలంగాణ ప్రభుత్వం

- ఇతర రాష్ట్రాల్లో 16 మంది చిన్నారుల మృతితో అప్రమత్తమైన సర్కార్
- రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్, కోల్డ్‌రిఫ్ సిరప్‌ల అమ్మకాలు తక్షణమే బంద్
- వైద్యుడి చీటీ లేకుండా దగ్గు మందులు వాడొద్దని తల్లిదండ్రులకు సూచన

వివరాలు 2లో..





# యుకె ప్రధాని స్టార్మర్ తో సమావేశం కానున్న ప్రధాని మోదీ

మహారాష్ట్ర లో రెండు రోజుల పర్యటనలో భాగంగా యుకె ప్రధాని కైర్ స్టార్మర్ మంగళవారం ముంబయికి చేరుకున్నారు. నేడు ముంబై లోని జియో వరల్డ్ సెంటర్‌లో జరిగే సిఇఓ ఫోరమ్‌కు స్టార్మర్ హాజరుకానున్నారు. దీనితర్వాత స్టార్మర్, ప్రధాని మోదీ గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ ఆరవ ఎడిషన్‌కు హాజరు కానున్నారు.

వివరాలు 2లో..



# 26/11 ర్వాత పాక్ పై ఎందుకు దాడి చేయలేదో కాంగ్రెస్ చెప్పాలి మోదీ




నవీ ముంబై: దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 2008లో జరిగిన ఉగ్రదాడులకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దీటుగా స్పందించలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విదేశీ ఒత్తిడులకు తలొగ్గిందని విమర్శించారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు

వివరాలు 2లో..

# విజయవాడ-హైదరాబాద్ హైవే విస్తరణ..

## కిలోమీటర్‌కు రూ.45 కోట్ల అంచనా!

- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణ
- నవంబర్ నాటికి డీపీఆర్ పూర్తి చేయాలని లక్ష్యం
- మొత్తం రూ.10,391 కోట్లతో భారీ ప్రాజెక్టు
- వచ్చే ఏడాది మార్చి కల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి
- ఏపీలో కొత్తగా 162 హెక్టార్ల భూసేకరణకు ఏర్పాట్లు
- 231 కిలోమీటర్ల మేర విస్తరణ పనులు




రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంత కీలకమైన హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) ఆరు వరుసల విస్తరణ పనులు ఊపందుకున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర

వివరాలు 2లో..

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రభుత్వానికి చెక్ పడుతుంది

- ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు దిశానిర్దేశనం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని వ్యాఖ్య
- ఎన్నికల ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని సూచన

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందినప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయగలమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని అన్నారు. దీనిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎవరికి అప్పగించిన పనులకు వారు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని తెలిపారు.బాకీ కార్డుల

వివరాలు 2లో..



## విజయవాడ-హైదరాబాద్ హైవే విస్తరణ..

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను నవంబర్ మొదటి లేదా రెండో వారంలోగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అనంతరం వచ్చే ఏడాది మార్చి నాటికి టెండర్ల ప్రక్రియను ముగించి, వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.తెలంగాణలోని దండుమల్కాపూర్ సమీపంలోని ఆందోల్ మైసమ్మ ఆలయం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ కనకదుర్గమ్మ గుడి వరకు మొత్తం 231.32 కిలోమీటర్ల మేర ఈ రహదారిని విస్తరించనున్నారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం మొత్తం రూ.10,391.53 కోట్లు అవసరమవుతాయని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో నిర్మాణ పనులకు రూ.6,775.47 కోట్లు, భూసేకరణ వంటి ఇతర అవసరాలకు రూ.3,616.06 కోట్లు కేటాయించారు. దీని ప్రకారం కిలోమీటర్ నిర్మాణానికి సగటున రూ.44.92 కోట్లు ఖర్చు చేయనున్నారు.ప్రాజెక్టులో భాగంగా రహదారి వెంట పలు కీలక నిర్మాణాలు చేపట్టనున్నారు. 33 మేజర్ జంక్షన్లు, 105 మైనర్ జంక్షన్లతో పాటు 4 కొత్త ఫ్లైఓవర్లు, 17 వెహికల్ అండర్‌పాస్‌లు/ఓవర్‌పాస్‌లు నిర్మించనున్నారు. ఏపీ పరిధిలో రెండు కొత్త బైపాస్‌లను కూడా నిర్మించనుండగా, మొత్తం ప్రాజెక్టులో 22.5 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ విధానంలో రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం 94 చోట్ల విశ్రాంతి ప్రాంతాలు, 16 బస్ షెల్టర్లు ఏర్పాటు చేయనున్నారు.ఈ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ పరిధిలో కొత్తగా 162 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుందని, దీనికి సుమారు రూ.1,414 కోట్లు అవసరమని అధికారులు తేల్చారు. భూసేకరణ, ఇతర అడ్డంకులపై చర్చించేందుకు ఇటీవలే ఎన్‌హెచ్ఏఐ, రోడ్లు-భవనాల శాఖ అధికారులు ఇతర ప్రభుత్వ శాఖలతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. డీపీఆర్‌ను ఖరారు చేసేందుకు వీలుగా రహదారి మార్గంలోని విద్యుత్ స్తంభాలు, చెట్లు, ఇతర నిర్మాణాల వివరాలను అక్టోబర్ చివరి నాటికి అందించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలన్నీ పూర్తయ్యాక, తుది డీపీఆర్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించనున్నారు.

## సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన... మత్స్యకారుల కోసం సముద్రంలో ప్రయాణం

గురువారం నాడు పిఠాపురం నియోజకవర్గంలో పవన్ పర్యటన
ఉప్పాడ మత్స్యకారులతో భేటీ, వారి సమస్యలు తెలుసుకోనున్న పవన్
సముద్ర కాలుష్యంపై స్వయంగా పరిశీలనకు పడవ ప్రయాణం
మత్స్యకారులను ఉద్దేశించి ఉప్పాడలో ప్రసంగం
నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పర్యటనకు సిద్ధమయ్యారు. గురువారం (అక్టోబర్ 9) ఆయన పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ముఖ్యంగా, సముద్ర జలాలు కలుషితమవుతున్నాయని వారు చేస్తున్న ఫిర్యాదులను స్వయంగా పరిశీలించేందుకు ఆయన సముద్రంలోకి వెళ్లనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.వివరాల్లోకి వెళితే, ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు చాలా కాలంగా సముద్ర కాలుష్యం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని నిర్ణయించుకున్న పవన్ కల్యాణ్, అధికారులతో కలిసి పడవలో సముద్రంలో ప్రయాణించి కాలుష్య ప్రభావిత ప్రాంతాలను పరిశీలించనున్నారు. ఈ పర్యటన ద్వారా మత్స్యకారుల వాదనల్లోని వాస్తవాలను గ్రహించి, తగిన చర్యలు చేపట్టాలని ఆయన భావిస్తున్నారు.సముద్ర పర్యటన అనంతరం, పవన్ కల్యాణ్ ఉప్పాడలో మత్స్యకారులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. వారి సమస్యలను విని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు. ఇదే పర్యటనలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన కూడా చేయనున్నారు.

## అమరావతి పనుల్లో కీలక ముందడుగు.. సిద్ధమైన సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం

రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రాష్ట్ర విభజన అనంతరం దాదాపు ఆరేళ్ల పాటు నిలిచిపోయిన అభివృద్ధి పనులకు ఊతమిస్తూ, రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) కోసం నిర్మించిన నూతన భవనం ప్రారంభానికి ముస్తాబైంది. ఈ నెల 13వ తేదీ ఉదయం 9:54 గంటలకు సీఎం చంద్రబాబు ఈ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి పనులను వేగవంతం చేయాలన్న లక్ష్యంతో ఈ భవన నిర్మాణాన్ని కేవలం 8 నెలల వ్యవధిలోనే పూర్తి చేయడం విశేషం.ప్రస్తుతం విజయవాడ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న సీఆర్డీఏ కార్యాలయం ఇకపై పూర్తిస్థాయిలో అమరావతి నుంచే పనిచేయనుంది. రూ. 257 కోట్ల వ్యయంతో, 3.07 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ+7 అంతస్తులతో ఈ భవనాన్ని నిర్మించారు. గత 8 నెలలుగా 500 మందికి పైగా కార్మికులు, ఇంజనీర్లు రేయింబవళ్లు శ్రమించి దీనిని పూర్తి చేశారు. ఈ నూతన కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి, సీఆర్డీఏ కమిషనర్ల ఛాంబర్లతో పాటు పరిపాలన, ఇంజనీరింగ్, ప్రణాళికా విభాగాలు, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీఎల్) కార్యాలయాలు కొలువుదీరనున్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.రాజధానిలోని లింగాయపాలెం సరిహద్దుల్లో, కీలకమైన సీడ్ యాక్సిస్ రోడ్డు, ఎన్ 11 రోడ్ల కూడలిలో మొత్తం 4.32 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో ప్రధాన భవనంతో పాటు పచ్చదనం, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. 176 కార్లు, 176 ద్విచక్ర వాహనాలు పార్క్ చేసేలా ఏర్పాట్లు చేశారు. పర్యావరణ హితంగా నిర్మించిన ఈ భవనానికి గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్ కూడా లభించింది. దీనివల్ల 44 శాతం విద్యుత్, 66 శాతం నీరు ఆదా అవుతాయని అంచనా. భవనం పైఅంతస్తులో ఉద్యోగుల కోసం జిమ్, క్యాంటీన్ వంటి సౌకర్యాలను కూడా కల్పిస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు లైన్ క్లియర్

ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. ఐదు దశల్లో జరిగే ఎన్నికల ప్రక్రియ ఈ నెల 9న ప్రారంభమై నవంబర్ 11న ముగుస్తుంది.
ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు 9న, సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికలకు 17న నోటిఫికేషన్ విడుదల చేస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. వివిధ కారణాలతో న్యాయస్థానాలు స్టే విధించిన కారణంగా 14 ఎంపీటీసీలు, 27 సర్పంచ్, 246 వార్డు స్థానాలకు ఎన్నికలను నిలిపివేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.
తొలి విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ రేపు ప్రారంభమవుతుంది. నామినేషన్లకు చివరి తేదీ అక్టోబర్ 11, ఆ తర్వాత రోజు నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 15న ఉపసంహరణ గడువు ఉంది. రెండో విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 13న నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. నామినేషన్లకు చివరి తేదీ అక్టోబర్ 15, మరుసటి రోజు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ గడువు అక్టోబర్ 19.

# మూడు దగ్గు మందులను నిషేధించిన తెలంగాణ ప్రభుత్వం

చిన్నారుల ఆరోగ్య భద్రత విష యంలో తెలం గాణ ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసు కుంది. తీవ్రమైన అనారోగ్యా నికి, మరణాలకు కారణమవు తున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న మూడు దగ్గు మందుల (సిరప్‌ల) అమ్మకాలపై తక్షణమే నిషేధం విధిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పిఫ్రెష్-టీఆర్ అనే సిరప్‌లను విక్రయించరాదని స్పష్టం చేసింది. కోల్డ్ రిఫ్ దగ్గుమందు వాడకంపైనా కొన్ని రోజుల కిందటే నిషేధం విధించింది.ఇతర రాష్ట్రాల్లో చోటుచేసుకున్న విషాదకర ఘటనలే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కోల్డ్‌రిఫ్ అనే సిరప్ వాడటం వల్ల 16 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమ త్తమైంది. కాంచీపురం కేంద్రంగా పనిచేసే స్రెసన్ ఫార్మాస్యూటికల్స్ సంస్థ తయారు చేసిన ఈ కోల్డ్‌రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు కూడా దృష్టి సారించారు.ఈ నిషేధాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ఫార్మసీలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వం కఠిన ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో, వైద్యుల పర్యవేక్షణ లేకుండా, ప్రిస్క్రిప్షన్ లేకుండా పిల్లలకు ఎలాంటి దగ్గు, జలుబు సిరప్‌లను ఇవ్వకూడదని తల్లిదండ్రులకు ప్రభుత్వం గట్టిగా సూచించింది. పిల్లల విషయంలో స్వంత వైద్యం ప్రమాదకరమని, ఏ చిన్న అనారోగ్యానికైనా తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని అధికారులు హెచ్చరించారు.

## యుకె ప్రధాని స్టార్మర్ తో సమావేశం కానున్న ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి

కాగా, ప్రధాని మోదీ నేడు ముంబయిలో నేవీ ముంబయి విమానాశ్రయం, ముంబయి మెట్రో %-% 2 వాటితో సహా పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ఫేజ్ -1 ని దాదాపు 19,650 కోట్ల వ్యయతో నిర్మించారు. ముంబయిలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన భూగర్భ మెట్రో లైన్ %-% 3ని నేడు మోదీ ప్రారంభించనున్నారు. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 సమావేశంలో దాదాపు 7,500 కంపెనీలు పాల్గొననున్నాయి. భారత్, అంతర్జాతీయ అధికార పరిధికి ప్రాతినిధ్యం వహిస్తున్న 800 మంది పారిశ్రామికవేత్తలు ఈ ఫెస్ట్ లో పాల్గొనన్నారు.

## 26/11 ర్వాత పాక్ పై ఎందుకు దాడి చేయలేదో కాంగ్రెస్ చెప్పాలి మోదీ

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్ ను నిలదీశారు మోదీ. నవీ ముంబై అంతర్జాతీయ విమాశ్రయం ఫేజ్-1ను మోదీ బుధవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ, దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడం తోనే ఉగ్రవాదులు దాని పై దాడి చేశారన్నారు. ఉగ్రదాడికి దీటుగా సైనిక చర్య తీసుకోకుండా ఇండియా పై ఒక దేశం ఒత్తిడి తెచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ హోంమంత్రి చిదంబరం ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రధాని ప్రస్తావించారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు.

తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదం పై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రభాకర్ రావుకు బిగుస్తున్న ఉచ్చు

- మొదటి పేజి తరువాయి

జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నుంచి అందిన నివేదికలో, డిజిటల్ ఫోరెన్సిక్ ప్లాట్‌ఫామ్ ద్వారా అత్యంత ముఖ్యమైన ఆధారాలు సేకరించినట్లు ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆధారాలు కేసు దర్యాప్తులో కీలకం కానున్నాయని ఆయన పేర్కొన్నారు.
గతంలో జరిగిన విచారణ సందర్భంగా, ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం కోర్టుకు ఫిర్యాదు చేసింది. దీంతో దర్యాప్తు అధికారులకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. తాజాగా బలమైన ఫోరెన్సిక్ ఆధారాలు లభించిన నేపథ్యంలో ఆయన బెయిల్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం గట్టిగా వాదించింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను అక్టోబర్ 14వ తేదీకి వాయిదా వేసింది.

# పత్తి కొనుగోళ్లకు అన్ని విధాలా సహకారం

- మొదటి పేజి తరువాయి

కృతజ్ఞతలు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోళ్లకు సహకరించడం లేదన్న వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవం. ఇప్పటికే మూడు సార్లు సీసీఐ ప్రతినిధులతో చర్చలు జరిపాం. కేంద్రమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లాం. ప్రస్తుతం కేంద్రం పత్తికి ఇస్తున్న మద్దతు ధర గత పదేళ్లలో పెరిగిన ఉత్పత్తి వ్యయాలకు అనుగుణంగా లేదు. మక్కలు, కంది, పెసలు, జొన్న, సోయా పంటల ఉత్పత్తుల్లో ప్రస్తుతం 25% కొనుగోళ్లకు మాత్రమే అనుమతిస్తోంది. ఈ సీలింగ్‌ను ఎత్తివేసి మొత్తం పంటలను కొనాలి. సీసీఐ ప్రతినిధులు టెండర్లు, జిన్నింగ్ మిల్లులతో ఒప్పందాలు, నోటిఫికేషన్ వంటి ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి త్వరితగతిన కొనుగోళ్లు చేపట్టాలి" అని తుమ్మల చెప్పారు.

**కోతుల బెడదను నివారించాలి**

తెలంగాణలో కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్

సూచించింది. బుధవారం ఛైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన, అటవీ, నాబార్డు అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. పంట పొలాల చుట్టూ సౌరవిద్యుత్ కంచెలతో పాటు ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అవలంబించాలని కమిషన్ సూచించింది.

## టీటీడీ 2026 డైరీలు, క్యాలెండర్లు అందుబాటులోకి.. నేటి నుంచే విక్రయాలు ప్రారంభం

టీటీడీ ప్రతి ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ముద్రించే నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల కోసం ఎదురుచూసే భక్తులకు శుభవార్త. 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీలు, క్యాలెండర్లు భక్తులకు అందుబాటులోకి వచ్చాయి. ఈ రోజు నుంచి వీటి విక్రయాలను టీటీడీ ప్రారంభించింది. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లోని విక్రయ కేంద్రాలతో పాటు ఆన్‌లైన్‌లో కూడా వీటిని బుక్ చేసుకునే సదుపాయాన్ని కల్పించింది.
భక్తుల సౌకర్యార్థం ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, విశాఖపట్టణం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లోని టీటీడీ సమాచార కేంద్రాలు, ఆలయాలు, కల్యాణమండపాల్లో వీటిని విక్రయానికి ఉంచారు. తిరుమలకు వచ్చే భక్తులు అక్కడి పబ్లికేషన్ స్టాల్‌లో వీటిని కొనుగోలు చేయవచ్చు.అదేవిధంగా, తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ఎదురుగా ఉన్న సేల్స్ సెంటర్, గోవిందరాజస్వామి ఆలయానికి సమీపంలోని ధ్యాన మందిరం, శ్రీనివాసం, విష్ణు నివాసం కాంప్లెక్స్‌లలో ప్రత్యేక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తిరుచానూరులోని టీటీడీ పబ్లికేషన్స్ స్టాల్స్‌లో కూడా ఇవి లభిస్తాయి.

## కాంగ్రెస్, ఎంఐఎం ఒకే తాను ముక్కలు

- మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో 30 స్థానాల్లో పోటీ చేయబోతున్న ఎంఐఎం.. ఆ పార్టీ పునాదులున్న హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగమేఘాల మీద జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కబరిస్థాన్‌లకు అనుమతిస్తోందని మండిపడ్డారు. ట్రిపుల్ తలాక్ రద్దు చేయడం ద్వారా ముస్లిం ఆడపడుచులకు భాజపా ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.

## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రభుత్వానికి చెక్ పడుతుంది

- మొదటి పేజి తరువాయి

ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు చేపట్టాలని అన్నారు. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని ఆకాంక్షించారు. ప్రచారం చివరి దశలో రోడ్డు షోలు నిర్వహించాలని నిర్ణయించారు.

# మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ ను, పట్టించుకోని అధికారులు

**రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు యధావిదం**

**నార్సింగి అక్టోబర్ 08 (సీ కే న్యూస్)** స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్న రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణలో భాగంగా నర్సింగ్ మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ ను పట్టించుకోని అధికారులు రాష్ట్రంలో, ఎన్నికల షెడ్యూల్ ను జారీ చేసినా, ఎన్నికల కమిషన్, అనంతరం ఎన్నికల కోడ్ ను అమలు పరచాలని జీవో జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు కూడా ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర మంతటా ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నా నార్సింగి గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టి లో మాత్రం కోడ్ ఇంకా అమలు కానట్టు కనబడుతోంది. కోడ్ అమలులోకి వచ్చి 11 రోజులు గడుస్తున్నా, నిబంధనల ప్రకారం 24 గం లో తొలగించాల్సిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు మాత్రం పట్టణ కేంద్రంలో దర్జాగా దర్శనమిస్తున్నాయి. ఓటర్లకు ప్రభావితం చేయకుండా ఉండేందుకు ఏ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు ఉండకూడదన్నది కోడ్ ఉద్దేశ్యం కాగా, కోడ్ అమలులోకి వచ్చి ఇంత కాలం గడిచినా "నాకు అడిగే వారు ఎవరు" అన్న చందంగా వ్యవహరిస్తున్న నార్సింగి ఈఓ తీరు పట్ల పలువురు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కోడ్ అమలులో భాగంగా రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం పాటిస్తున్న ఈఓ పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## నారాయణఖేడ్ : వక్ఫ్ భూమిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న ఎంఐఎం అధ్యక్షులు మోహిద్ పటేల్





**అక్టోబర్ 08 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి..**
నారాయణఖెడ్ మునిసిపాలిటీ పరిధిలోని పాత సువర్ణ థియేటర్ వెనుక, పట్టాపగలు దర్గా హజ్రత్ బయజీద్ హైద్రీకు చెందిన వక్ఫ్ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా జేసీబీల సహాయంతో షెడ్లు నిర్మించేందుకు ప్రయత్నించిన ఘటన చోటుచేసుకుంది. ఈ విషయమై సమాచారం అందుకున్న ఎంఐఎం నారాయణఖెడ్ అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు.
మొహీద్ పటేల్ నారాయణఖెడ్ సబ్ కలెక్టర్, పోలీస్ అధికారులతో మాట్లాడి అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయించారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, "వక్ఫ్ భూములపై అక్రమ ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు. వక్ఫ్ ఆస్తుల రక్షణ కోసం కఠినంగా వ్యవహరిస్తాం" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మజహార్, %చీవీజ% కమిటీ అధ్యక్షుడు అషూ ఖతీబ్, మిస్బా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 08,** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల విధులను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.
బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణ వంటి అంశాలపై ఆయన అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తన బాధ్యతను కట్టుదిట్టంగా, సమన్వయంతో నిర్వర్తించాలని సూచించారు. ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎంసీసీ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, వాటి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.
పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్ కేంద్రాలను గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.
మండల కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు వంటి ప్రక్రియలపై సంబంధిత సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి అభ్యర్థులు తమ నామినేషన్ ఫారాలను ముందుగానే తనిఖీ చేసుకునే సౌకర్యం కల్పించాలని సూచించారు.
రిటర్నింగ్ ఆఫీసర్లు స్వీకరించిన నామినేషన్లను అదే రోజు టీ పోల్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, ప్రతి రోజు సాయంత్రం నాటికి రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్లు (మండల ఎం సీ సీ నోడల్ అధికారులు) ఎస్ ఎస్ టి, , ఎఫ్ ఎస్ టి బృందాల నివేదికలను సేకరించి జిల్లా నోడల్ అధికారులకు పంపాలని సూచించారు. జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ సంబంధిత ఆర్డీవో సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలిపారు.
తుది అభ్యర్థుల జాబితా ప్రకటించిన తర్వాత బ్యాలెట్ పేపర్ తయారీ మరియు ముద్రణను తెలుగు వర్ణమాల క్రమంలో ఖచ్చితత్వంతో నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని కేంద్రాల వారీగా వేరు చేసి భద్రంగా ఉంచాలని ఎంపీడీఓలను ఆదేశించారు.
రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ర్యాలీలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్ల వినియోగానికి సంబంధించి ఎస్ హెచ్ ఓ/ సిఐ ల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని కలెక్టర్ సూచించారు.
నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి అక్టోబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు జరగనుంది. అక్టోబర్ 12న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 13న అప్పీల్ స్వీకరణ, అక్టోబర్ 14న అప్పీల్ విచారణ జరగనున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు అక్టోబర్ 15వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉండగా, అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని వివరించారు.
జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, చట్టబద్ధంగా, సమన్వయంతో నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నోడల్ అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఎక్సైజ్ సూపరిటెండెంట్ జానయ్య మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 08,**
కొత్తగూడెంలో ప్రకాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారుల హాజరు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పర్యవేక్షణ, విద్యా కార్యక్రమాల అమలు విధానాలను సమీక్షించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, పిల్లలకు సమయానికి ఆహారం, పాలు, గుడ్లు అందజేయాలని ఆదేశించారు.
అలాగే, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు అందించే పోషకాహార పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా అనే విషయంపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ భవనం పరిశుభ్రత, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, నేర్చుకునే సామగ్రి వాడకం తదితర అంశాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.
ప్రతి అంగన్‌వాడీ కేంద్రం బాలల సమగ్రాభివృద్ధికి కేంద్రబిందువుగా మారాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఈ పరిశీలనలో అంగన్వాడీ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ "బాకీ కార్డు" ఉద్యమం

- **ఏ వర్గానికి కాంగ్రెస్ ఎంత బాకీ ఉందో ఇంటింటికి ఈ కార్డుతో ప్రజలకు వివరిద్దాం.**
- **రాబోయే స్థానిక సంస్థల, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుదాం.**
- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
- **మల్లాపూర్ లో ఇంటింటా తిరిగి బాకీ కార్డ్ పంపిణీ**

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీల పేరుతో బాకీ పడ్డ మొత్తాన్ని తక్షణం చెల్లించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు డిమాండ్ చేశారు. ఈ సందర్భగా. ఆయనమాట్లాడుతూ ఈ సందర్భంగా వివిధ హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను నెరవేర్చకుండా ప్రజలకు లక్షలాది రూపాయలను బాకీపడ్డారని అవన్నీ చెల్లించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతు బంధు మొదలుకొని మహిళలకు, యువతులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు తులం బంగారం ఎప్పుడు ఇస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అతి తక్కువ ప్రీమియంతోఆరోగ్య అడ్వాన్స్డ్ పాలసీ.

- **నాగులవంచ శాఖ మేనేజర్**
- **నాగ సురేష్ కుమార్.**



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** అతి తక్కువ ప్రీమియంతో ఆరోగ్య అడ్వాన్స్డ్ పాలసీ
ఆరోగ్య బీమా కేవలం తెలంగాణ బ్యాంకు ఖాతాదారులకుమాత్రమే అతి తక్కువ ప్రీమియంతో అందజేయబడుతుంది అని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాగులవంచ శాఖ మేనేజర్ నాగ సురేష్ కుమార్ తెలిపారు. కుటుంబంలో భర్త, భార్య మరియు ఇద్దరు పిల్లలు వరకు ఈ పాలసీలో కవర్ చేయబడుతుంది. ఫ్లాట్ ప్రీమియంతో కూడిన ఏకైక ఆరోగ్య బీమా ఆరోగ్య అడ్వాన్స్డ్ పాలసీ. బీమా చేయబడిన మొత్తం 5,00,000 – 20,00,000 ఉంటుంది.
%్రాణ% ఖర్చు 3000 నుండి 7500 వరకు తిరిగి చెల్లించబడుతుంది.
వయస్సు 18–55 సంవత్సరాలు (పిల్లల వయస్సు 3 నెలలు అంతకంటే ఎక్కువ).
55 సంవత్సరాల వయస్సు వరకు వైద్యం తనిఖీ లేకుండా పాలసీ ఇవ్వబడును. ఇప్పటికే ఉన్న వ్యాధి 2 సంవత్సరాల తర్వాత వర్తిస్తుంది. 60 రోజుల ముందు ఆసుపత్రి ఖర్చులు మరియు 90 రోజుల తరువాత ఆసుపత్రి ఖర్చులు కవర్ చేయబడుతుంది. కుటుంబం యజమాని యొక్క వయసునీ బట్టిప్రీమియంనిర్ణయించబడుతుంది. పాలసీ యొక్క ప్రారంభం మొదటి 30 రోజుల తర్వాతవర్తిస్తుంది. ప్రమాదవశత్తు జరిగే చికిత్సలకు తక్షణమే చికిత్స లభ్యమవుతుంది అని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాగులవంచ శాఖ మేనేజర్ నాగ సురేష్ కుమార్ తెలిపారు.

## పాపకొల్లు ఎంపీటీసీ బరిలో కొదుమూరి

- **అధిష్టానం అవకాశం కల్పిస్తే మరింత ప్రజాసేవ చేస్తా**



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావధాతిరం నాయక్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు సీనియర్ కాంగ్రెస్ నేత కొదుమూరి కోటేశ్వరరావు స్థానిక సంస్థల పోరు జోరందుకుంది. ఆశావహుల జాబితా శాంతాడంత పెరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలానికి చెందిన కొదుమూరి కోటేశ్వరరావు తాను సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు. రాష్ట్రప్రభుత్వం చొరవతో మారిన రిజర్వేషన్ల కారణంగా జూలూరుపాడు మండలం పాపకొల్లు %వీ్రా. ౧. జ%. 1 కు ఓసీ వచ్చిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో జూలూరుపాడు మండలంలో పాపకొల్లు నుండి కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొదుమూరి కోటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలియజేశారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌లికి సన్నిహితుడిగా పేరున్న లికొదుమూరి ఎంపీటీసీ బరిలో నిలుస్తుండటంతో ఈసారి స్థానిక సంస్థల పోరు రసవత్తరంగా మారనుంది.

## బత్తిని జంగమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 8.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించిన బత్తిని జంగమ్మ %ష/శీ% బిక్షపతి గారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోడిగె నరసింహ గౌడ్ తన వంతు 5000/– రూ ఆర్థిక సాయం వారి కుమారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన ధ్వజస్తంభం నిర్మాణం.

**పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏజేఆర్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని కాంచనపల్లి గ్రామ మధిరలో ఉన్న మాధవ నగర్ లో ,శివలింగము ధ్వజస్తంభ గణపతి కార్తికేయ శిఖర గ్రామ మధిరలో ఉన్నప్రతిష్ట మహొత్సవంలో పాల్గొన్న %ూాజీ=% ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోరం.

● ఎంపితో కలిసి ఇల్లందు నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల పరిస్థితుల పై ఉప ముఖ్యమంత్రి తో ఎమ్మెల్యే చర్చ..





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 08,** తెలంగాణ రాష్టం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని బుధవారం ప్రగతి భవన్ నందు మర్యాద పూర్వకంగా కలసి ఇల్లందు నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల పరిస్థితుల పై మహబుబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి చర్చించిన ఇల్లందు నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత గౌరవ శాసన సభ్యులు కోరం కనకయ్య.

వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, గ్రంధాలయం మాజీ చైర్మెన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గణేష్, సర్దార్, కంట్రాక్టర్ రాము తదితరులు ఉన్నారు.

## ఈఎస్ఐ సౌకర్యం పై అవగాహన సదస్సు

● సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 08,** సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని 10 మంది అంతకన్నా ఎక్కువ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను కలిగి 21వేల నెలసరి జీతం కన్నా తక్కువ జీతభత్యం కలిగి ఉన్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యొక్క కాంట్రాక్టర్లను కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అలాగే వారికి సంబంధిత సింగరేణి అధికారులు, సిబ్బంది తో ఈఎస్ఐ సౌకర్యము పై అవగాహన సదస్సును 08 అక్టోబర్ %ఱ% 09 అక్టోబర్ లలో కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్, కాన్ఫరెన్స్ హల్ నందు ఉదయం 10.00 గంటలకు నుండి ఈఎస్ఐసి అధికార బృందం హైదరాబాద్ వారిచే ఈ అవగాహన సదస్సు తో పాటు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 10 మంది అంతకన్నా ఎక్కువ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను కలిగి 21వేల నెలసరి జీతం కన్నా తక్కువ జీతభత్యం కలిగి ఉన్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యొక్క కాంట్రాక్టర్లను కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అలాగే వారికి సంబంధిత సింగరేణి అధికారులు, సిబ్బంది తో ఈ అవగాహన సదస్సునుతో పాటు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నుండి పాల్గొన్న డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు సింగరేణి సంస్థల్లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తొలి అడుగుగా ఈఎస్ఐ (ఉద్యోగుల రాష్ట్ర భద్రతా బీమా) సౌకర్యాన్ని అందించేందుకు సింగరేణి యాజమాన్యం వారు ఈ అవగాహన తన ఏర్పాటు చేశారని ఈ సౌకర్యం కేవలం కార్మికులకే కాకుండా వారి కుటుంబ సభ్యులకూ వర్తించనుందని, దీని ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు మెడికల్ సౌకర్యాలు పొందగలుగుతారని తెలియజేసారు. అలాగే సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ వారం రోజులలో చేయించుకోవాలని జిఎం శాలెం రాజ్ అన్నారు.

## నాగేశ్వరరావుకు నివాళులర్పించిన గౌడ్ యువజన సంఘం అధ్యక్షుడు పంది రాజు గౌడ్ .

**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈరోజు చింతకాని మండలం నాగలిగొండ గ్రామం పంది నాగేశ్వరరావు గౌడ్) బ్రెయిన్ స్ట్రోక్ తో రెండు నేలాలు గా చావుతో పోరాడి ఈరోజు మరణించడం జరిగింది ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనసారా కోరుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరిగింది



ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ యువజన సంఘం అధ్యక్షులు పంది రాజు గౌడు పాల్గొని పంది నాగేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలు



● కాంట్రాక్టర్లు %ఱ% కాంట్రాక్టర్ల ఉద్యోగుల సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 08,** సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలుచేయుట కొరకు 08 అక్టోబర్ 09 అక్టోబర్ తేదీలలో నిర్వహించే కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్ల ఉద్యోగుల సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం లో భాగముగా జిఎం(పర్సనల్) ఐఆర్ %ఱ% పిఎం శ్రీమతి కవితా నాయుడు అధ్యక్షతన బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్ కొత్తగూడెం ఏరియాల పరిధిలోని కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్ల ఉద్యోగులకు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిఎం(పర్సనల్) ఐఆర్ %ఱ% పిఎం శ్రీమతి కవితా నాయుడు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించే ఉద్దేశ్యం తో సింగరేణి సంస్థ ఛైర్మన్ %ఱ% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీఎన్. బలరామ్ చొరవతో సింగరేణి సంస్థ వ్యాప్తముగా గల కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కలిపించబోతున్నామని, ఇందులో భాగముగా ముందుగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్ కొత్తగూడెం ఏరియాల నాన్-మైనింగ్ కాంట్రాక్టు కార్మికులకు పైలట్ ప్రాజెక్టు కింద ఈఎస్ఐ సదుపాయం కల్పించటానికి కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్ల ఉద్యోగులకు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ ఈఎస్ఐ పథకంలో సభ్యత్వం పొందుటకు కాంట్రాక్ట్ ఉద్యోగుల నెల జీతం 21,000 లోపు ఉండాలని, అదే విధముగా మొదటి దశ సభ్యత్వ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో 10 లేదా అంతకంటే ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్ల కు మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని, రెండవ దశలో 10 మంది కంటే తక్కువ కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్ల కు కూడా అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ ఈఎస్ఐ పథకం ద్వారా కాంట్రాక్టు కార్మికులకు వైద్య సదుపాయం తో పాటు భీమా సౌకర్యం కూడా ఉంటుంది అని కావున ఈ సదుపాయాన్ని కాంట్రాక్టర్ల ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంకా నాన్- మైనింగ్ లో పనిచేస్తున్న వారికి ఉదహరించిన అర్హతలు కలిగిన కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్ల ఉద్యోగులు వారి సంబందిత నోడల్ అధికారులతో సంప్రదించి ఈ రిజిస్ట్రేషన్స దవకాశాన్ని సద్వినియోగ పరచుకొన వలసినదిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈఎస్ఐసి అధికారులు సంబందిత ఏరియాల అధికారులు సిబ్బంది ఈఎస్ఐ వెబ్ పోర్టల్ నందు కాంట్రాక్టర్లకు కాంట్రాక్ట్ ఉద్యోగుల సభ్యత్వాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, ఏజిఎం (పర్సనల్) కే.అజయ్ కుమార్, డిజిఎం (పర్సనల్) వై.వి.ఎల్.వరప్రసాద్, జివి మోహన్ రావు, ఖమ్మం ఈఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి.సాయి కుమార్, డివై.పిఎం నరేన్ చక్రవర్తి, అధికారులు,కాంట్రాక్టర్లు కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి



**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**
**పాల్వంచ మండలంలో కొత్వాల పర్యటన**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), అక్టోబర్ 08,** త్వరలో స్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు తమ సత్తా చాటి పార్టీ అభ్యర్థుల విజయానికి కంకణ బద్దులు కావాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతేలబోర, ఎస్సీ కాలనీ, బంద్రుగొండ, గ్రామాలలో కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాలలో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే స్థానికంగా కూడా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. కార్యకర్తలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి జడ్పిటిసి,ఎంపిటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, పెద్దమ్మతల్లి దేవాలయం చైర్మన్ బాలినేని నాగేశ్వర రావు, కాంగ్రెస్ నాయకులు ధర్మసోత్ ఉపేందర్ నాయక్,జమ్ముల రాజశేఖర్,మాజీ ఎంపీపీ కాక శ్రీనివాసరావు,దంతెల బోర మాజీ సర్పంచ్ బెల్లం అలివేలు, నాయకులు బోధ శ్రీలత రెడ్డి,గోసుల సతీష్, కొర్రయ్య,తెల్లం మల్లేష్, పోలేబోయిన వెంకటేశ్వర్లు, కంటే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి .

**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** మార్చి 2024 నుండి రిటైర్మెంట్ అయినటువంటి ఉపాధ్యాయ, ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని
ఉమ్మడి ఖమ్మం జిల్లా
రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్ జై రామ్, ప్రధాన కార్యదర్శి ఎం భారతి మాట్లాడుతూ గత 20నెలల నుండి12వేలమందిరాష్ట్రవ్యాప్తంగా రిటైర్మెంట్ అయ్యారని, వారికి వెంటనే ఇవ్వవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 20 నెలల అయినప్పటికీ నేటికీ అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వస్తాయి అనే ఉద్దేశంతోపిల్లల పెండ్లి కోసం ,ఇంటి నిర్మాణాల కోసం ఇతరత్రా అనేక విధాలుగా వేరేచోట అప్పులు తెచ్చి ఇబ్బంది పడి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలామంది ఆర్థిక బాధలతో చనిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ బెనిఫిట్స్ కమిటేషన్ , గ్రాటివిటీ, జిపిఎఫ్, ఈ ఎల్ ఎన్కాష్మెంట్ ,పిఆర్సి ఏరియాస్ మొదలగున్నవి రిటైర్మెంట్ అయిన మరుసటి నెల వెంటనే ఇస్తారని ,కానీ నేటికీ అవి పెన్షనర్లు ఖాతాలో జమకాలేదనివారువివరించారు .ఇప్పటికైనారాష్ట్ర ప్రభుత్వం నెలకు 700 కోట్లు పెండింగ్ బిల్లులు కోసం విడుదల చేస్తామని చెబుతుందని ,వాటిలో



సగభాగం 300 కోట్ల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద తక్షణమే విడుదల చేసి ఏకకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్ అందే విధంగా కృషి చేయాలని వారు రాష్ట్ర ముఖ్యమంత్రి కి,ఆర్థిక మంత్రికి, రాష్ట్ర మంత్రులకి
విజ్ఞప్తి చేసినారు. ఇప్పటికే కొన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లకు వినత పత్రం సమర్పించామని, భవిష్యత్తులో ప్రభుత్వం స్పందించకపోతే ఇందిరా పార్క్ వద్ద నిరసన తెలుపుతామని వారు హెచ్చరించారు . కార్యక్రమంలో ఎం రామారావు, అంబటి శాంతయ్య,ఎస్
సత్యనారాయణ ,డి లక్ష్మయ్య, సాగర్, పీవీ నాగేందర్ , ముత్యం, రామకోటేశ్వరరావు, మహేందర్, భద్రయ్య ,శ్రీనివాస్, ఆచార్యులు ,గోవిందరావు, రామచంద్ర రావు ,కృష్ణారావు, సుధాకర్ ,లక్ష్మీనారాయణ, కిషన్ రావు ,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## కోమర్తి రమణ ని పరామర్శించిన జనసేన నాయకులు



**నక్కపల్లి సి కే న్యూస్ :అక్టోబర్ 8:** నక్కపల్లి మండలంలో గుల్లిపాడు గ్రామానికి చెందిన జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు కోమర్తి రమణ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన ఓజి సినిమా పాయకరావుపేటలో శ్రీలక్ష్మి థియేటర్లో చూసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న సమయంలో శునకం అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రమణ రోడ్డుపై పడుపోవడంతో ఆయన కాలుకు తీవ్రంగా గాయమై కాలు విరిగిపోవడం జరిగింది. హాస్పిటల్ చికిత్స అనంతరం ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న రమణను బుధవారం జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, రమణయ్యపేట జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు, కసిరెడ్డి ఆదినారాయణ, నక్కపల్లి మండ.ల ప్రజా ప్రతిభ తెలుగు దినపత్రిక రిపోర్టర్ కుర్రా గోవింద్, జనసేన యువనాయకుడు తుమ్మల ఈశ్వరరావు, లు కలిసి ఆయనను పరామర్శించి ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ప్లకార్డులతో నిరసన.

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిహెచ్పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 08,** డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ (బి.ఆర్) గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తోలుత పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి అనంతరం ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేసిన సిపిఐ అనుబంధ సంఘం దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకత్వం. ఈ కార్యక్రమానికి డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు బరిగెల భూపేష్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు,డిహెచ్పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ రాకేష్ కిషోర్ వేసిన పిల్ పై ప్రసంగిస్తూ మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో నీ ఆలయాల విషయం భారత పురావస్తు శాఖ(ఆర్కియాలో జికల్ సర్వే ఆఫ్ ఇండియా) పరిధిలో ఉంటుందని మీరు సుప్రీంకోర్టు గుమ్మం తట్టే బదులు అక్కడికి వెళ్తే బాగుంటుందని సూచించారు, అందుకు ఆగ్రహించిన మతోన్మాది న్యాయవాది రాకేష్ కిషోర్ సనాతన ధర్మం జోలికి వస్తే ఈ దేశం సహించబోదని నినాదాలు చేస్తూ తన బూటు తో సీజేఐ పై దాడి చేయడానికి ప్రయత్నించగా మార్షల్స్ అడ్డుకోవడం జరిగిందన్నారు. భారతదేశ న్యాయ చరిత్రలో చీకటి అధ్యాయనమని పేర్కొన్నారు. దళిత జాతికి చెందిన జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన సీనియర్ న్యాయవాది, మతోన్మాది రాకేష్ కిషోర్ పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి తక్షణమే బహిష్కరించి నాన్బెయిలబుల్ కేసు పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇది కేవలం జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి మాత్రమే కాదని భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కరిషా రత్నకుమారి, రాష్ట్ర సమితి సభ్యురాలు మామిడి ధనలక్ష్మి, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు రవి కిరణ్, కొచ్చర్ల రాకేష్ కాంత్, టి. నర్సింగరావు , జంగం ప్రసాదరావు, మంద నిర్మల, పి.భాగ్య, మద్దెల విజయలక్ష్మి, మెరుగు అనసూయ, దార్ల లక్ష్మి, అన్నెం లక్ష్మీనారాయణ, పి.రోజా, ఉస్మాన్ ఖాన్, పి.నర్సిరెడ్డి, బి. సత్తెమ్మ,కే. భారతి, ఎండి ఆశబి, ఎండి యాకుబ్ పాషా, ఎస్.కె అహ్మద్ పాషా బట్టు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మధిర వ్యవసాయమార్కెట్ యాడ్ నందు డిజిటల్ సర్వే..



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి :మధిర వ్యవసాయ మార్కెట్ యాడ్ అభివృద్ధిలో భాగంగా గౌరవ భట్టి విక్రమార్క మల్లు గారు ఆదేశానుసారం మధిర మార్కెట్ యార్డ్ నందు ఈరోజు మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో డిజిటల్ సర్వే (ట్రోపో గ్రఫీ) నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దినేష్ కుమార్,ఉపాధ్యక్షుడు ఐలూరి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా, నాయకులు సూరంశెట్టి నాగభూషణం,వేమిరెడ్డి లక్ష్మారెడ్డి,కర్నాటి రామారావు,పాటిబండ్ల సత్యంబాబు,పత్తేపురుపు సంగయ్య,ఆవల కిరణ్,షేక్ జానీ భాష,నన్నపనేని రామారావు తదితరులు పాల్గొన్నారు

# బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ

పువ్వాళ దుర్గాప్రసాద్



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లా స్థాయిలో పదవులు అనుభవించిన నాయకులు మధిర నియోజకవర్గానికి పట్టుమని పది కోట్ల రూపాయలు కూడా తీసుకురాలేదు

మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ అభివృద్ధికి రెండు సంవత్సరాలలోనే 6000 కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చారు

ఈరోజు మధిర మండలంలో దెందుకూరు గ్రామంలో నూతనంగా ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..

ప్రజలకు బూటకపు వాగ్దానాలు చేసి పది సంవత్సరాలు అధికారాన్ని అనుభవించిన కెసిఆర్, కేటీర్ ఈరోజు ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదు అన్నారు.. బిఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తాం అని చెప్పి రైతులకు మోసం చేసింది.దళితుడిని సీఎం చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని, కేజీ టు పీజీ ఉచిత విద్య అందరికీ అందేలా చేస్తామని, ప్రతి ఇంటికి దళిత బంధు ఇస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని, రైతులకు యూరియా ఉచితంగా ఇస్తామని, అర్హులందరికీ డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పి, కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నేడు మాట్లాడుతున్న దగా కోరు మాటలు చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే ఇచ్చిన వాగ్దానాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు బంధు, పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్నబియానికి 500 రూపాయల బోనస్, తెల్ల రేషన్ కార్డు వారికి సన్న బియ్యం పంపిణీ చేయడం, నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆదుకోవాలని ప్రణాళిక రచించి, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచి పేదలకు అండగా నిలబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్, కేటీర్ వాళ్ళ స్థాయికి దిగజారి మాట్లాడటం విడ్డూరంగా ఉంది అన్నారు ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడటం వలన మీ పరువు మీరే తీసుకుంటున్నారన్నారు, జిల్లా స్థాయిలో పదవులు అనుభవించిన నాయకులు పది కోట్ల రూపాయల నిధులు కూడా మధిర నియోజక వర్గానికి తీసుకురాలేదు, నేడు మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో నియోజకవర్గానికి ఐదు, ఆరు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలో ఉంది. ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టిన సిగ్గు రాలేదని త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తాం అని అన్నారు

ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్త సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మండల కిసాన్ సెల్లార్ దీక్ష దుంప వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణం, కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు,నిడమనూరు వంశీకృష్ణ, ఆవుల కిరణ్ సంపసాల రామకృష్ణ ఐటం ప్రసాద్ కర్లపూడి వాసు పగిడిపల్లి డేవిడ్, కరివేద సుధాకర్, తన్నీరు రామకృష్ణ మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## తక్కెళ్ళపాడు గ్రామానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.నేడు ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామం లో జరిగే కూరపాటి సౌలు మాదిగ అన్నగారి కుమారుడు కూరపాటి పవన్ వెడ్స్ రమ్య గార్ల వివాహ కార్యక్రమానికి మంద కృష్ణ మాదిగ ఉదయం 11:00 గంటలకు తక్కెళ్ళపాడు గ్రామానికి చేస్తున్నారు.

%వీ=ూా మీ్రా%నాయకులు నాయకులు అభిమానుల పాల్గొని విజయవంతం చేయగలరు.

# ప్రజాస్వామ్య విలువలపై దాడి హేయమైన చర్య




- చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- ఇది అత్యున్నత హోదాలో దళితుడు ఉండటం ఓర్వని ఆధిపత్య శక్తుల దాడి
- అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలి
- ఐవైసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 08,భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలని ఐవైసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ వద్ద సుప్రీం ధర్మాసనంపై విధుల్లో ఉన్న చీఫ్ జస్టిస్ పై దాడి రాజ్యాంగ స్ఫూర్తిపై జరిగిన దాడిగా భావిస్తూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డిఅధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చీకటి మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుతున్న న్యాయ కోవిదుడిగా చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి స్ఫూర్తిదాయకుడిగా నిలిచాడని అలాంటి వ్యక్తి మీద దాడికి దిగడం ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని మండిపడ్డారు. ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడి అన్నారు. విధుల్లో ఉండగానే పేపర్ రోల్ విసిరే బూటుతో దాడి చేసే ప్రయత్నం చేసిన లాయర్ రాకేష్ కిషోర్ ను చట్టప్రకారం కఠినంగా శిక్షించి, మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సనాతన ధర్మం పేరుతో మత ద్వేషాన్ని నింపుకొని విధుల్లో ఉండగానే సుప్రీంలో దాడికి దిగడం హేయమైనదని అన్నారు. దాడి చేసిన మనోనిబ్బరాన్ని కోల్పోకుండా ఇలాంటి ఘటనలు నా దృష్టిని మళ్లించలేవు, నా పనితీరును ప్రభావితం చేయలేవని స్పష్టంగా ప్రకటించి తనపై కేసు పెట్టనని చెప్పి కోర్టులో వివిధ కేసులపై విచారణ కొనసాగించిన గొప్ప హృధారభావం ఉన్న వ్యక్తి జస్టిస్ గవాయి అని గుర్తుచేశారు. స్వతంత్రమైన న్యాయవ్యవస్థలో ఇలాంటి ఘటనలు జరగకుండా కుల, మత, రాజకీయ ఇతరత్రా ఆధిపత్య ప్రభావాలు లేకుండా కాపాడాలని ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఇల్లందు ప్రెసిడెంట్ ఈసం లక్ష్మణ్, భద్రాచలం ప్రెసిడెంట్ ఎదారి ప్రదీప్, అశ్వారావుపేట ప్రెసిడెంట్ గుంపుల రవితేజ, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ లు, మతిన్, రామ్మూర్తి, పవన్ ప్రణయ్ వెంకటేష్, సోషల్ మీడియా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అరుణ్, మౌనిష్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కల్లూరి సంపత్, అశోక్, ప్రేమ్, సదా, మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మన అందరి గుడి...

## శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో పూజ కార్యక్రమం...



పెబ్బేరు అక్టోబర్/ 8 (సి కే న్యూస్)పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం గుడి ప్రాంగణంలో గుడి నిర్మాణం భాగంలో గుడి పైకప్పు వేయడం జరిగినది. కావున ఈరోజు పూజ కార్యక్రమం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో శివ భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది. గుడికి విరాళం ఇచ్చేవారు ఈ కింది అకౌట్ కి పంపగలరు అకౌంట్ నెంబర్ 50200107233605 హెచ్డిఎఫ్సి ఐఎఫ్సి నెంబర్ హెచ్డిఎఫ్సి 0002095 గల నెంబర్ కు పంపగలరు...

# ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం ఈరోజు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ముదిగొండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మరియు అంగన్వాడి స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు, పిల్లలకు బిస్కెట్స్ మరియు అరటిపండు పంచుతూ పిల్లలకు భవిష్యత్తు గురించి చదువు గురించి చదువుకుంటే జీవితం ఎలా ఉంటుందో చదువుకోకపోతే జీవితం ఎలా ఉంటుందో పిల్లలకి అవగాహన వచ్చేలాగా తెలియజేయడం జరిగింది

పిల్లలు తల్లిదండ్రులతో ఎలా ఉండాలి టీచర్స్ తో ఎలా ఉండాలి డిస్కస్ చేయడం జరిగింది

నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి గ్రామాల్లో రాజకీయ నాయకులైన పెద్దవారైనా సీనియర్ స్టూడెంట్స్ అయినా ఖాళీ సమయాల్లో పాఠశాలకు వెళ్లి మీ యొక్క ఎక్స్పీరియన్స్ ని విద్యార్థులతో షేర్ చేసుకుంటే చిన్నతనంలో పిల్లలకి భవిష్యత్తు గురించి తెలియదు కాబట్టి వారి భవిష్యత్తుకు మీరు కొంచెం సహాయం చేసిన వారు అవుతారు

యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్%చీ౦=జ% ముదిగొండ మండలం అధ్యక్షులు

# పేకాట పాపరాయులు పట్టివేత....

పెబ్బేర్ మున్సిపాలిటీ అక్టోబర్ 8( సి కే న్యూస్) ఈరోజు పెబ్బేరు మండలంలో సాయంత్రం నాలుగు గంటల సమయంలో పెబ్బేరు మండలం రంగాపూర్ శివారులలో కర్నూలు వైపు గల ఎన్ హెచ్ 44 రోడ్డు కుడివైపున అందాజ 400 మీటర్ల దూరంలో కృష్ణానది వంతెన దగ్గర పాడుబడిన నీటి ప్లాంట్ వద్ద గద్వాల ఏరియా మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఉప్పరి ఆంజనేయులు, గువ్వల రాముడు, కావాలి ఉశన్న, బండమీది గోవింద్, కావాలి బాలకృష్ణ మరియు కొంతమంది కలిసి డబ్బులు పెట్టి మూడు ముక్కలాట ఆడుతూ ఉండగా నమ్మదగ్గ సమాచారం మేరకు పై స్థలమునకు ఎస్సై పెబ్బేరు మరియు సిబ్బంది వెళ్లి రైడ్ చేయగా ఐదు మంది నిందితులు మరియు వారి వద్ద నుంచి మొత్తం= 22,250/- నగదును, 5 సెల్ ఫోన్ లను, 10 బైకులను, అదేవిధంగా పేక ముక్కలను, స్వాదినపరుచుకున్నాము. అంతేగాక మరి కొంతమంది అక్కడి నుండి పారిపోయినారు. తదుపరి ఇద్దరు పంచల సమక్షంలో అక్కడే పంచనామ నిర్వహించి, వీరిని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని పెబ్బేర్ ఎస్సై యుగేందర్ రెడ్డి తెలియజేశారు.



# షెడ్యూల్ ప్రకారం రేపు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్...

- నేడు 10.30గంటలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్న ఎస్ఈసీ..



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు..

అక్టోబర్ 9 నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలివిడత నామినేషన్లు..

అక్టోబర్ 23 తొలివిడత పోలింగ్, నవంబర్ 11న ఓట్ల లెక్కింపు...

# నేటి వరకు ఎలాంటి ప్రాతినిధ్యానికి నోచుకోని మిగిలిపోయిన బిలియా నాయక్ తండ.




సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. ముదిగొండ మండల కేంద్రం అయినటువంటి ముదిగొండ గ్రామం గ్రామపంచాయతీలో అంతర్భాగమైనటువంటి బిలియా నాయక్ తండ కి గ్రామపంచాయతీ ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు ఎలాంటి ప్రాతినిధ్యానికి నోచుకుని తండగా మిగిలిపోయింది

ఎంపిటిసిలు కావచ్చు సర్పంచ్ కావచ్చు వార్డ్ నెంబర్లు కావచ్చు ఈరోజు వరకు కూడా రిజర్వేషన్ ఏ ఒక్కటి కూడా నోచుకోలేని బిలియా నాయక్ తండ..

ఎలాగూ రిజర్వేషన్ల గొడవ నడుస్తుంది.. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి బిలియా నాయక్ తండలో కూడా చదువుకున్న విద్యార్థులు గ్రామానికి అభివృద్ధి చేయాలని ఉత్సాహంతో ఉన్న యువకులు చాలామంది ఉన్నారు

ఈ రిజర్వేషన్లు మారి ముదిగొండ బిలియా నాయక్ తండకి న్యాయం జరుగుతుందని వేచి చూద్దాం

14 వార్డులో ఒక వార్డు అయిన ఎస్టి రిజర్వేషన్ అయి ఉంటే బాగుండేది

యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ %చీ౦=జ

పెన్ సత్తా
PEN SATTA Telugu Daily

# ఎడిటోరియల్

## సంతాన భాగ్యానికి ఎన్నెన్ని చిక్కులో

ప్రపంచంలోనే అతి ఎక్కువ జనాభా గల దేశం మనది. అయినా ప్రతిచోటా సంతాన సాఫల్య కేంద్రాలు వెలుస్తుండటమే విచిత్రం. ఎంతోమంది దంపతులు సంతానం కలగక చింతిస్తుండటం తరచూ చూస్తుంటాం. డాక్టర్లు, ఆసుపత్రుల చుట్టూ తిరగటం గమనిస్తుంటాం. ఎందుకీ విచిత్ర పరిస్థితి? దీనికి కారణలేంటి?

ప్రస్తుతం చాలామంది మహిళలు ఉన్నత చదువులు చదువుతున్నారు. ఉద్యోగాలు చేస్తున్నారు. ఉన్నత పదవులు అందుకుంటున్నారు. ఇలా చదువులు, కెరీర్ ధ్యాసలో పడటం వల్ల పెళ్లి చేసుకోవటమూ ఆలస్యమవుతోంది. ఇప్పుడు చాలామంది 25 ఏళ్లు దాటినా వివాహం చేసుకోవటం లేదు. చేసుకున్న తర్వాతా సంతానం కనటాన్ని వాయిదా వేస్తున్నవారు. మగవారు కూడా జీవితంలో స్థిరపడ్డ తర్వాతే పిల్లలను కనాలని భావిస్తున్నారు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుండటం, ఉమ్మడి కుటుంబాలు కనుమరుగు కావటం, పిల్లలను కన్న తర్వాత వారి ఆలనా పాలనా చూసుకునేవారు ఇంట్లో లేకపోవటం వంటివీ ఇలాంటి నిర్ణయం తీసుకోవటానికి పురికొల్పుతున్నాయి. కెరీర్ పరంగా ఇది మంచిదే కావొచ్చు గానీ ఆలస్యమవుతున్నకొద్దీ గర్భం ధరించటం కష్టమవుతూ వస్తుంటుంది. రెండు మూడేళ్లు ప్రయత్నిస్తున్నా గర్భం ధరించకపోతే దంపతులు కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడినీ ఎదుర్కోవాల్సి వస్తుంటుంది. ఇది ఆందోళనకు దారితీయటమే కాదు, సంతానం కలగటంలోనూ ఇబ్బందులకు దారితీస్తుంది.

**ఆ దశ పరిమితమే**

మహిళల్లో సంతానం కలిగే దశ పరిమితం. రజస్వల నుంచే ఇది మొదలైనప్పటికీ తొలినాళ్లలో అండం సరిగా విడుదల కాదు. నెలసరీ సక్రమంగా అవదు. అంటే రెండు మూడేళ్ల తర్వాతే సంతానం కలిగే అవకాశముంటుంది. మహిళల్లో సంతానం కలిగే అవకాశం 32 ఏళ్ల నుంచీ తగ్గుతూ వస్తుంటుంది. ఇది 37 ఏళ్లు తర్వాత గణనీయంగా పడిపోతుంది. మనదగ్గర మగవారికి ఏ వయసులోనైనా సంతానాన్ని కనే సామర్థ్యముంటుందని భావిస్తుంటారు. ఇది నిజం కాదు. మగవారికీ వయసు మీద పడుతున్నకొద్దీ సంతానం కలిగే సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. వీర్యం నాణ్యత, శుక్రకణాల సంఖ్య 35 ఏళ్ల తర్వాత తగ్గుముఖం పడుతుంది.

**ముందు నుంచే హెచ్చరికలు**

సంతానలేమితో బాధపడే మహిళల్లో రజస్వల నాటి నుంచే కొన్ని హెచ్చరిక సంకేతాలు కనిపిస్తుంటాయి. నెలసరి సక్రమంగా రాకపోవచ్చు. చాలా త్వరగా గానీ, మరీ ఆలస్యంగా గానీ అవ్వచ్చు. కొందరికి నెల కన్నా ఎక్కువ సమయం పట్టొచ్చు. మరికొందరికి కొన్ని నెలల తర్వాతా నెలసరి రావొచ్చు. ఒకసారి రుతుక్రమం మొదలైతే ఎక్కువ కాలం కొనసాగొచ్చు కూడా. కొందరు 18 ఏళ్లు వచ్చినా అసలు రజస్వలే కాకపోవచ్చు. ఊబకాయం, అవాంఛిత రోమాలు మొలవటం, విడవకుండా మొటిమలు వేధించటం, తీవ్రమైన కడుపునొప్పి వంటి సంకేతాలూ ఉండొచ్చు. ఇలాంటి సమస్యలకు ప్రధానంగా హార్మోన్ల సమతుల్యత లోపించటం దోహదం చేస్తుంటుంది. అండాశయాల్లో నీటితిత్తులు (పీసీఓఎస్), అండం సరిగా విడుదల కాకపోవటం, చిన్నవయసులోనే అండాశయాలు పనిచేయటం మానెయ్యొచ్చు. ఇలాంటి సమస్యలకు చాలావరకూ రక్త పరీక్షలు, స్కానింగ్‌తో గుర్తించొచ్చు.

ఇతర సమస్యలు కూడా: హార్మోన్ల మోతాదులు మామూలుగా ఉన్నా కూడా కొన్ని అవయవ సమస్యలూ సంతానం కలగటంలో ఇబ్బందులు సృష్టించొచ్చు. ఉదాహరణకు- ఎండోమెట్రియోసిస్. ఇందులో గర్భాశయం లోపలి పొర (ఎండోమెట్రియం) గర్భసంచి వెలుపలా పెరుగుతుంది. ఇది అండాశయాలను దెబ్బతీయొచ్చు, ఫలోపియన్ గొట్టాలు మూసుకునేలా చేయొచ్చు. గతంలో కడుపు భాగంలో జరిగిన శస్త్రచికిత్సలూ లోపల మచ్చ ఏర్పడేలా చేయొచ్చు. కొందరిలో కడుపులో వచ్చే క్షయ, కటిభాగంలో వచ్చే ఇతరత్రా సమస్యలూ గర్భధారణకు ఇబ్బంది కలిగించొచ్చు. కొందరికి పుట్టుకతోనే గర్భాశయంలో లోపాలు ఉండొచ్చు.


మగవారిలో ఇలా..: మగవారిలో క్రోమోజోమ్‌ల లోపాలు, వృషణాలు కిందికి దిగకపోవటం, వృషణాల ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలు సంతానం కలగకపోవటానికి దారితీయొచ్చు. వరిబీజం కూడా ఒక కారణమే. మద్యం తాగటం, సిగరెట్లు కాల్చటం, మాదక ద్రవ్యాల వ్యసనం వంటివీ వీర్యం నాణ్యత, పనితీరును దెబ్బతీయొచ్చు.

ఉమ్మడిగా..: ఆడవారిలోనూ, మగవారిలోనూ మధుమేహం, ఇతర దీర్ఘకాల సమస్యలూ సంతానలేమికి కారణమవుతుంటాయి. ఊబకాయం కూడా పెద్ద ముప్పు కారకమే. పురుగుమందులు, ప్లాస్టిక్స్, వాహనాల నుంచి వెలువడే పొగ వంటి పర్యావరణ అంశాలూ సంతానం కలగకపోవటానికి దారితీస్తుంటాయి.

చికిత్స శాస్త్రీయంగానే: గర్భధారణకు ప్రయత్నిస్తున్నా సంతానం కలగకపోవటం మనసును కలచివేస్తుంది. కుంగుబాటుకు దారితీస్తుంది. అందువల్ల శాస్త్రీయ పద్ధతిలో చికిత్స తీసుకోవాలి. ఐవీఎఫ్ వంటి పద్ధతులు ఎంతో మేలు చేస్తాయి. ఆయా వ్యక్తులకు అనుగుణంగా చికిత్స చేయాల్సి ఉంటుంది. భార్యాభర్తలు ఒకరినొకరు నిందించుకోకుండా కలిసికట్టుగా ప్రయత్నిస్తే సంతానభాగ్యాన్ని పొందటం పెద్ద కష్టమేమీ కాదు.

**ఎప్పుడు సమస్య?**

సంతానం కోసం నిజంగా, తరచూ ప్రయత్నిస్తున్నప్పటికీ ఏడాది దాటినా గర్భం ధరించకపోతే సంతానలేమి సమస్యగా పరిగణిస్తారు. దీనికి కారణం సుమారు 15% మహిళల్లో ఉంటే.. దాదాపు 15% మగవారిలో ఉంటుంది. ఇద్దరినీ కలిపితే 15% వరకూ కారణం కనిపిస్తుంటుంది. కొన్నిసార్లు ఎలాంటి కారణం లేకపోయినా సంతానం కలగకపోవచ్చు.



# రెటీనా మీద వయసు దెబ్బ

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు.

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. కంట్లోకి కాంతి ప్రవేశించటం ద్వారానే సమస్త ప్రపంచం కనిపిస్తుంది. కంటి వెనకాల ఉండే రెటీనా చేసే పని ఇదే. దీని మధ్య భాగమే మాక్యులా. ఇది రెటీనాలో 2% మాత్రమే ఆక్రమిస్తుంది గానీ మెదడులో చూపునకు సంబంధించి పనుల్లో 50% పాలు పంచుకుంటుంది. రెటీనా మిగతా భాగం మొత్తం దృశ్యాన్ని చూపిస్తే.. మాక్యులా స్పష్టమైన చూపును ప్రసాదిస్తుంది. ఉదాహరణకు- పుస్తకం ముందేసుకున్నామనుకోండి. చూడటానికి మొత్తం పుస్తకమంతా కనిపిస్తుంది గానీ చదువుతున్నప్పుడు అక్షరాల మీదే దృష్టి సారిస్తాం కదా. అవి స్పష్టంగా కనిపించటానికి తోడ్పడేది మాక్యులానే. రంగురంగుల దృశ్యాలు సవివరంగా కనిపించటానికి తోడ్పడే కోన్స్ కణాలూ దీనిలోనే పెద్ద మొత్తంలో ఉంటాయి. అందుకే దీనికి రక్త ప్రసరణా ఎక్కువ అవసరమవుతుంది. వయసు మీద పడుతున్నకొద్దీ ఇది క్షీణిస్తూ రావటమే సమస్యగా పరిణమిస్తుంది. అందుకే దీన్ని ఏజ్ రిలేటెడ్ మాక్యులా డీజనరేషన్ (ఏఎండీ లేదా ఏఆర్ఎండీ) అంటారు.

### ఏంటీ సమస్య?

రెటీనాలో పది పొరలుంటాయి. అన్నింటికన్నా వెనక ఉండేది రెటినల్ పిగ్మెంట్ ఎపిథిలియం (ఆర్‌పీఈ). దీని ముందుభాగంలోనే రాడ్స్, కోన్స్ కణాలుంటాయి. తక్కువ కాంతికి స్పందించే రాడ్స్ రాత్రి చూపునకు తోడ్పడతాయి. ప్రకాశవంతమైన కాంతికి స్పందించే కోన్స్ కణాలు పగటి దృశ్యాలకు కీలకం. మాక్యులా క్షీణతలో కోన్స్ దెబ్బతింటాయి కాబట్టి దృశ్యక్షేత్రంలో మధ్య భాగం మసకబారుతుంది. చుట్టుపక్కల దృశ్యాలు మాత్రం బాగానే కనిపిస్తాయి. ఉదాహరణకు- ముల్లులతో కూడిన గడియారం వంక చూస్తున్నారనుకోండి. అంకెలు కనిపిస్తుంటాయి గానీ ముల్లులు కనిపించవన్నమాట. రంగులూ అంత స్పష్టంగా కనిపించవు.

### రెండు రకాలు

మాక్యులా క్షీణతలో పొడి (డ్రై), తడి (వెట్) అని రెండు రకాలున్నాయి. సాధారణంగా 90% మందిలో పొడి రకమే కనిపిస్తుంది. మిగతా 10 శాతం మందిలో తడి రకం కనిపిస్తుంది. పొడి రకం నెమ్మదిగా ముదురుతూ వస్తుంది. అందువల్ల క్రమంగా చూపు తగ్గుతూ వస్తుంది. అదే తడి రకంలో ఉన్నట్టుండి చూపు తగ్గుతుంది.

**పొడి రకం:** రక్త ప్రసరణ తగ్గటం, వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) ప్రేరేపితం కావటం వల్ల ఆర్‌పీఈ కణాలు దెబ్బతినొచ్చు. వృద్ధాప్య ప్రక్రియలో భాగంగానూ ఇవి క్షీణించొచ్చు. దీంతో అక్కడ పసుపుపచ్చ ముద్దలు (డ్రుసెన్స్) ఏర్పడతాయి. మాక్యులా క్షీణతకు బీజం ఇవే. డ్రుసెన్స్ క్రమంగా ఒకదాంతో మరోటి కలుస్తూ రావటం వల్ల చూపు తగ్గటం ప్రారంభమవుతుంది. మొదట్లో ఎలాంటి ఇబ్బందీ ఉండదు. మధ్యస్థ దశలో చీకట్లో సరిగా కనిపించకపోవచ్చు. తుది దశలో లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. మరోవైపు షడ్భుజి ఆకారంలో ఉండే ఆర్‌పీఈ కణాల అమరిక మారిపోయి, చిందరవందరగా అవుతాయి. ఇవి ఒకదాని మీదికి మరోటి చేరినప్పుడు మధ్యలో ఖాళీలు ఏర్పడతాయి. అనంతరం కణాలు చనిపోవటం వల్ల ఆ భాగం నునుపుగా అవుతుంది. దీంతో అదంతా తెల్లగా అవుతుంది. ఈ స్థితిలో చాలావరకూ చూపు దెబ్బతిని పోతుంది.

**తడి రకం:** ఆర్‌పీఈ కణాలు చనిపోవటం వల్ల అక్కడ మరమ్మతు ప్రక్రియ మొదలవుతుంది. దీనికి రక్తాన్ని సరఫరా చేయటానికి కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయి. కాకపోతే ఇవి చిట్లటం.. వీటిల్లోంచి ద్రవం, రక్తం లీక్ కావటమే సమస్యగా పరిణమిస్తుంది. లీక్ అయిన రక్తం గూడుకట్టి హఠాత్తుగా చూపు తగ్గిపోతుంది.

### లక్షణాలు, సంకేతాలు

మాక్యులా క్షీణతలో చూపు నెమ్మదిగా తగ్గుతూ వస్తుంది. చివరికి పూర్తిగా చూపు పోతుంది. తొలిదశలో వస్తువులు వంకరగా.. చిన్నగా లేదా పెద్దగా కనిపిస్తుంటాయి (మెటామార్ఫా ప్సియా). సమస్య ముదురుతున్నకొద్దీ మధ్యభాగంలోని దృశ్యాలు మసక బారుతూ వస్తాయి (స్కోటోమా). తడిరకంలో మధ్యలోని దృశ్యాలు కనిపించటం హఠాత్తుగా ఆగుతుంది.

చీకటి గదిలోకి వెళ్లినప్పుడు కళ్లు ఆ వెలుగుకు అలవాటు పడటానికి ఎక్కువ సమయం పట్టటం.

రంగులు సరిగా కనిపించకపోవటం. అంతా నలుపు, తెలుపు మాదిరిగా కనిపించటం.

వస్తువుల అంచులు స్పష్టంగా తెలియక పోవటం.

పడుకున్నప్పుడు కంట్లో లైట్లు వెలుగుతున్నట్టు అనిపించటం.

కంటి ముందు ఏవో తిరుగుతున్నట్టు, కదులు తున్నట్టు భ్రాంతి కలగటం.

అందరికీ అన్ని లక్షణాలు ఉండాల్సిన పనిలేదు. కొందరికి కొన్నే ఉండొచ్చు. ఇలాంటివి గమనిస్తే మాక్యులా క్షీణించి ఉండొచ్చని అనుమానించాలి.

### నిర్ధారణ ఎలా?

మాక్యులా క్షీణతను గుర్తించటానికి లక్షణాలే కీలకం. దీన్ని అనుమానిస్తే ముందుగా చూపు ఎలా ఉంది? రంగులు కనిపిస్తున్నాయా? లేదా? అనేవి పరీక్షిస్తారు. ఆమ్స్లర్ గ్రిడ్ పరీక్ష కూడా చేస్తారు. ఇందులో అడ్డం, నిలువు గీతలతో కూడిన గ్రిడ్‌ను చూడమంటారు. మామూలుగానైతే గీతలు తిన్నగా కనిపించాలి. కానీ ఏఎండీ గలవారిలో గ్రిడ్ మధ్యలో గీతలు చెదిరిపోయినట్టుగా, వంకరటింకరగా కనిపిస్తాయి. అనంతరం కళ్లలో చుక్కల మందు వేసి, రెటీనా విప్పారిన తర్వాత.. ఆప్తల్మోస్కోపీ, స్లిట్‌ల్యాంప్ పరీక్షలు చేస్తారు. వీటితో చాలావరకూ సమస్య బయటపడుతుంది.

ఓసీటీ: మాక్యులా క్షీణతను నిర్ధారించటానికి ఆక్యులర్ కొహెరెన్స్ టోమోగ్రామ్ (ఓసీటీ) పరీక్ష కీలకం. ఇదే ప్రామాణికం. ఇది 3డీలో రెటీనా చిత్రాలు తీస్తుంది. ఇందులో కణాలు చనిపోయినచోట రెటీనా పలుచగా అవటం, కొత్త రక్తనాళాలు ఏర్పడటం, రక్తం గూడు కట్టడం వంటి మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. దీంతో సమస్య ఎక్కడుందో, ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తాయి. ఇప్పుడు యాంజియోగ్రామ్‌తో కూడిన ఓసీటీ పరీక్ష (ఓసీటీఏ) కూడా అందుబాటులో ఉంది. ఇది రెటీనాలోని పొరలను విడివిడిగా చిత్రాలు తీసి చూపిస్తుంది. దీంతో సమస్య మరింత స్పష్టంగా బయటపడుతుంది.

ఫ్లోరోసీన్ యాంజియోగ్రఫీ: ఓసీటీతోనూ సమస్య స్పష్టంగా తేలకపోతే ఇది అవసరమవుతుంది. ఇందులో సూది సాయంతో రక్తనాళం ద్వారా వర్ణద్రవ్యాన్ని పంపించి, ఫండస్ కెమెరాతో వేగంగా రెటీనా చిత్రాలు తీస్తారు. కొత్త రక్తనాళాలు ఎక్కడ లీక్ అవుతున్నాయి? ఎంత రక్తం లీక్ అవుతోంది? వంటి వివరాలు తెలుస్తాయి. ఇది జబ్బును నిర్ధరించటానికే కాకుండా.. లేజర్ చికిత్సతో లీక్ అవుతున్న రక్తనాళాలను మూసేయటానికీ వీలు కల్పిస్తుంది.

ముప్పు కారకాలు ఇవీ

వయసు: ప్రధాన కారణం ఇదే. యాభై ఏళ్ల లోపువారిలో మాక్యులా క్షీణించే అవకాశం చాలా తక్కువ. అదే 50-60 ఏళ్ల వయసువారిలో ప్రతి 200 మందిలో ఒకరికి క్షీణించొచ్చు. 60-70 ఏళ్లవారిలో ప్రతి వంద మందిలో ఒకరికి.. 70-80 ఏళ్లవారిలో వంద మందిలో ఇద్దరికి తలెత్తే అవకాశముంది. అదే 80 ఏళ్లు దాటితే ప్రతి వంద మందిలో 12 మందికి రావొచ్చు.

**చర్మం రంగు:** అదృష్టం కొద్దీ పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మనకు మాక్యులా క్షీణత ముప్పు తక్కువ. ఎందుకంటే ఇది ముదురు, నలుపు చర్మం గలవారికన్నా తెల్ల చర్మం గలవారికి ఎక్కువగా వస్తుంది.

**పొగ తాగటం:** ఈ అలవాటు గలవారికి ఆరు రెట్లు ఎక్కువగా మాక్యులా క్షీణించే అవకాశముంది.

**ఇతర కారణాలు:** అధిక రక్తపోటు నియంత్రణలో లేకపోవటం, రక్తనాళాల్లో కొవ్వు పూడికలు ఏర్పడటం, చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం, ఊబకాయం, కొవ్వు పదార్థాలు.. ముఖ్యంగా మాంసాహారం ఎక్కువగా తినటం, ఎండలో ఎక్కువగా తిరగటం, జన్యువుల వంటివీ కారణం కావొచ్చు.

### చికిత్స ఏంటి?

పొడి మాక్యులా క్షీణతను పూర్తిగా నయం చేయలేం. కానీ ముదరకుండా చూడొచ్చు. ఇందుకు పోషకాల చికిత్స మేలు చేస్తుంది. విటమిన్ సి, విటమిన్ ఇ, జింక్, రాగి, ల్యూటిన్, జియోగ్జాంతిన్‌తో కూడిన మాత్రలను రోజుకు ఒకటి చొప్పున ఆరు నెలల పాటు వేసుకోవాల్సి ఉంటుంది.

తడి మాక్యులా క్షీణతకు యాంటీవెజ్ఎఫ్ మందులు బాగా ఉపయోగపడతాయి. వీటిని సూది ద్వారా కంటి లోపలికి ఇస్తారు. ఇవి అసాధారణ రక్తనాళాల సంఖ్యను తగ్గిస్తాయి. ద్రవం, రక్తం ఎక్కువగా లీక్ కాకుండానూ చూస్తాయి. గూడు కట్టిన రక్తాన్ని కరిగిస్తాయి. కొందరికి లేజర్ సాయంతోనూ కొత్త రక్తనాళాలు మూసుకుపోయేలా చేయొచ్చు. దీంతో చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. గూడు కట్టిన రక్తం కరగటం వల్ల అంతకు ముందున్న చూపూ తిరిగి వస్తుంది.

### నివారించుకోవచ్చా?

ముందు నుంచే ఆహార, విహారాల్లో జాగ్రత్తలు పాటిస్తే మాక్యులా క్షీణించకుండా కాపాడుకోవచ్చు. వీటిల్లో అన్నింటికన్నా ముఖ్యమైంది సమతులాహారం తినటం. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి. ఆహారంలో విటమిన్ సి, ఇ, ల్యూటిన్, జియాగ్జాంతిన్, జింక్, రాగితో కూడిన పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

మాంసాహార కొవ్వు పదార్థాలు పరిమితం చేసుకోవాలి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలతో కూడిన చేపలు వంటివి తినటం మంచిది.

సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాల్చొద్దు. ఒకవేళ అలవాటుంటే మానెయ్యాలి.

ఎక్కువగా ఎండలో తిరిగేవారు యూవీ ప్రొటెక్టెడ్ కళ్లద్దాలు ధరించాలి.

బరువు అదుపులో ఉంచుకోవాలి. ఊబకాయం, బొజ్జ తగ్గించుకోవాలి. 80 ఏళ్లు దాటినవారు ఓసీటీ పరీక్ష చేయించుకోవాలి. కుటుంబంలో ఎవరైనా మాక్యులా క్షీణత గలవారుంటే సంతానాన్ని కనే ముందు జన్యు కౌన్సెలింగ్ తీసుకోవాలి.

# కొడతారా హ్యాట్రిక్?

## నేడు విశాఖలో దక్షిణాఫ్రికాతో భారత్ ఢీ

## మహిళల వన్డే ప్రపంచకప్

## మధ్యాహ్నం 3 నుంచి



మహిళల ప్రపంచకప్‌లో బలహీన జట్లయిన శ్రీలంక, పాకిస్థాన్‌లతో మ్యాచ్‌ల్లో ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ, వాటిని అధిగమించి ఘనవిజయాలు సాధించిన భారత్.. ఇప్పుడిక బలమైన దక్షిణాఫ్రికాతో సవాలుకు సిద్ధమైంది. అచ్చొచ్చిన వేదిక విశాఖపట్నంను అనుకూలంగా మలుచుకుని హర్మన్‌ప్రీత్ సేన హ్యాట్రిక్ విజయం నమోదు చేయాలనేది అభిమానుల ఆకాంక్ష.

మహిళల వన్డే ప్రపంచకప్‌లో వరుసగా రెండు విజయాలతో జోరుమీదున్న భారత్.. మూడో విజయంపై కన్నేసింది. గురువారం విశాఖపట్నంలోని వీసీఏ-వీడీసీఏ స్టేడియంలో హర్మన్‌ప్రీత్‌సేన.. దక్షిణాఫ్రికాను ఢీకొనబోతోంది. ఇంగ్లాండ్ చేతిలో చిత్తుగా ఓడాక, గత మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను ఓడించిన సఫారీ జట్టు ఆత్మవిశ్వాసం ప్రోది చేసుకుంది. ఆల్‌రౌండ్ బలంతో కనిపిస్తున్న దక్షిణాఫ్రికాను ఓడించడానికి భారత్ కాస్త శ్రమించాల్సిందే. కానీ ఓటమే ఎరుగని విశాఖపట్నంలో మ్యాచ్ జరుగుతుండడం, జట్టు ఫామ్ కూడా బాగుండడంతో టీమ్‌ఇండియాకు హ్యాట్రిక్ విజయం మరీ కష్టమేమీ కాకపోవచ్చు.ఆ ఇద్దరూ అందుకోవాలి: తొలి రెండు మ్యాచ్‌ల్లో గెలిచినప్పటికీ.. బ్యాటింగ్ తడబాటు భారత్‌కు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ నిరాశపరిచారు. మిగతా బ్యాటర్లు సమయోచితంగా రాణించడంతో ఆ మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించింది. కానీ దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో ఈ ఇద్దరూ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయాల్సిందే. తర్వాతి మ్యాచ్ ఆస్ట్రేలియాతో కాబట్టి బ్యాటింగ్ విభాగం సమష్టిగా సత్తా చాటడం ఎంతో ఆవశ్యకం. ప్రతీక రావల్ పెద్ద స్కోర్లు చేయకపోయినా.. మంచి లయలోనే ఉంది.



హర్లీన్ డియోల్ నిలకడగా రాణిస్తోంది. మిడిలార్డర్లో దీప్తి శర్మ కీలక పాత్ర పోషిస్తోంది. గత మ్యాచ్‌లో రిచా ఘోష్ జట్టును ఆదుకుంది. అనారోగ్యంతో గత మ్యాచ్‌కు దూరమైన ఆల్‌రౌండర్ అమన్‌జ్యోత్ గురువారం బరిలోకి దిగే అవకాశముంది. ఆమె కోసం రేణుక సింగ్ తన స్థానాన్ని త్యాగం చేయాల్సిందే. యువ ఫాస్ట్‌బౌలర్ క్రాంతి గౌడ్ సూపర్ ఫామ్‌లో ఉండడం భారత్‌కు అతి పెద్ద సానుకూలాంశం. ఆమె జట్టుకు అదిరే ఆరంభాలందిస్తోంది. స్పిన్నర్లు దీప్తి, స్నేహ్ రాణా, శ్రీ చరణి చక్కటి ప్రదర్శన చేస్తున్నారు. విశాఖ పిచ్ స్పిన్నర్లకు అనుకూలం కాబట్టి వీరు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.ప్రత్యర్థి.. బలంగా: ఈ ప్రపంచకప్‌లో సమతూకంతో కనిపిస్తున్న జట్లలో దక్షిణాఫ్రికా ఒకటి. ఆరంభ పోరులో పేలవ ప్రదర్శన చేసినప్పటికీ.. న్యూజిలాండ్‌పై తన అసలు ఆటను బయటికి తీసింది సఫారీ జట్టు. 232 పరుగుల లక్ష్యాన్ని 9 ఓవర్లకు పైగా మిగిలుండగానే ఛేదించేసింది దక్షిణాఫ్రికా. భీకర ఫామ్‌లో ఉన్న ఓపెనర్ తజ్మిత్ బ్రిట్స్ ఆ మ్యాచ్‌లో సెంచరీ సాధించగా.. సునె లుజ్ శతక సమాన ఇన్నింగ్స్ (83 నాటౌట్) ఆడింది. వీరికి తోడు కెప్టెన్ లారా వోల్వార్ట్, మరిజేన్ కాప్, అనెకె బోష్, క్లో ట్రైయాన్‌లతో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ బలంగా కనిపిస్తోంది. బౌలింగ్‌లో ఆరంభ ఓవర్లలో కాప్‌ను ఎదుర్కోవడం భారత బ్యాటర్లకు సవాలే. స్పిన్నర్ ఎంలబాతోనూ ముప్పు పొంచి ఉంది. ఇంకా ట్రైయాన్, క్లాస్, ఖకాలతో దక్షిణాఫ్రికా బౌలింగ్ కూడా మెరుగ్గా కనిపిస్తోంది. ముఖాముఖి రికార్డులో మాత్రం దక్షిణాఫ్రికాపై భారత్‌దే పైచేయి కావడం సానుకూలాంశం.

**తుది జట్లు (అంచనా).. భారత్:** స్మృతి మంధాన, ప్రతీక రావల్, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్, అమన్‌జ్యోత్, స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్, శ్రీ చరణి.
దక్షిణాఫ్రికా: లారా వోల్వార్ట్ (కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, సునె లుజ్, మరిజేన్ కాప్, అనెకె బోష్, జాఫ్టా, క్లో ట్రైయాన్, డిక్లెర్క్, ఎంలబా, ఖకా, క్లాస్.

# పూరి సర్ కల ఫలించేది ఎప్పుడు?



సినిమాలు తీసినా తీయకపోయినా, సక్సెస్ ఫెయిల్యూర్ సంగతి ఎలా ఉన్నా.. ఇండస్ట్రీలో పూరి జగన్నాథ్ గురించి చర్చ జరుగుతూనే ఉంటుంది. తన సుదీర్ఘ కెరీర్ లో ట్యాలెంటెడ్ కమర్షియల్ డైరెక్టర్ పూరి పరిశ్రమలోని అందరు అగ్ర హీరోలతో పని చేసారు.. ఒక్క మెగాస్టార్ చిరంజీవితో తప్ప. మెగా హీరోల్లో పవన్ కల్యాణ్, రామ్ చరణ్, అల్లు అర్జున్, వరుణ్ తేజ్ వంటి హీరోలతో సినిమాలు తీసాడు పూరి. కానీ చిరంజీవితో సినిమా తీయలేకపోయాడు. పలుమార్లు చిరుతో సినిమా తీయాలని ప్రయత్నించినా కానీ విఫలమయ్యాడు. అప్పట్లో చిరంజీవి రాజకీయాలు విరమించి ఖైదీ నంబర్ 150 చిత్రంతో పరిశ్రమలో రీఎంట్రీ ఇచ్చినప్పుడు -ఆటో జానీ - కథను వినిపించాడు పూరి. కానీ స్క్రిప్టు సంపూర్ణంగా లేకపోవడంతో చిరు ఓకే చెప్పలేదు. ఆ ప్రాజెక్ట్ ఆగిపోయినా ఎలాగైనా చిరును ఒక సినిమాకి కమిట్ చేయించాలని పూరి చేయని ప్రయత్నం లేదు. అయినా కుదరలేదు...

అయితే చిరంజీవితో సినిమా తీయాలి! అనుకోవడానికి కారణం... పూరి కూడా అందరిలాగే మెగాస్టార్ కి వీరాభిమాని.



తన స్కూల్ డేస్ లో చిరంజీవి ఫోటోగ్రాఫ్ ని ఆర్ట్ వేసాడు పూరి. నాటి ఫోటోగ్రాఫ్ ఇప్పటికీ పూరి వద్ద పదిలంగానే ఉంది. పాత డైరీని తిరగేసినప్పుడు చిరంజీవి ఫోటో గీసినది బయటపడిం దట. దానిని సోషల్ మీడియాల్లో పోస్ట్ చేసి పూరి తన ఫేవరెట్ హీరో చిరంజీవి గురించి ఎమోషనల్ గా స్పందించారు. -ఖైది- విడుదలైనప్పుడు థియేటర్ కి వెళ్లి అక్కడ లాంజ్ లోని డిస్ ప్లే గ్లాసెస్‌లో చిరంజీవి డ్రాయింగ్ ఫోటోని ఉంచారట. 60/40 ఫోటోగ్రాఫ్ ని ఇప్పటికీ పదిలంగా దాచి ఉంచిన పూరి దానిని ఇన్ స్టాలో ప్రదర్శనకు పెట్టారు. ఆ రోజు థియేటర్ లోని గ్లాసెస్ లో ఈ ఫోటోని ఉంచిన ఆ అభిమాని పేరు పూరి జగన్నాథ్ అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.

అదే సమయంలో చిరంజీవి- పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇటీవలే -మన శంకర వరప్రసాద్ గారు- సెట్స్ లో పూరి నేరుగా చిరును కలిసి ఆశీర్వాదం అందుకున్నారు గనుక ఇకపై అయినా ప్రాజెక్ట్ వర్కవుట్ అవుతుందనే భావిద్దాం.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com